హాల్‌టికెట్‌లో పరీక్షా కేంద్రం లొకేషన్ పొందుపర్చాలి

బాలకృష్టారెడ్డికి వినతిపత్రం విద్యార్థి సంఘం నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 7: ప్రవేశ పరీక్షల ప్రాథమిక కీపై అభ్యంతరాలకు చెల్లించాల్సిన ఫీజును రూ.500 నుంచి రూ.200లను తగ్గించాలని, హాల్ టికెట్‌లోనే క్యూఆర్ కోడ్‌తో... పరీక్షా కేంద్రం లొకేషన్‌ను పొందుపర్చాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకృష్టారెడ్డికి జేఎన్‌టీయూహెచ్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం విద్యార్థి సంఘం నేతలు వినతిపత్రం అందించారు. ఫీజును పెంచడం వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు పరీక్ష కేంద్రం అడ్రస్‌లు సరిగ్గా తెలియక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, దీని కోసం టెక్నాలజీని వినియోగించి క్యూఆర్ కోడ్‌తో లొకేషన్‌ను తెలపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రాహుల్‌నాయక్, శివకృష్ణ, ఇంద్రాణి, హేమంత్, సిద్ధార్థ, దుర్గాప్రసాద్, తనూజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల మహా పడిపూజలు



దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలో స్థానిక సంగమేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శివ పడి పూజ మహోత్సవంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంబిపూర్ కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారి కృపా కటాక్షంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. వేడుకలు స్థానిక నేతలతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– దుండిగల్ ,ఫిబ్రవరి 7

నేటి నుంచి సూరారం కట్ట మైసమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

దుండిగల్ ,ఫిబ్రవరి 7: కొలిచేటి భక్తుల కొమ్ము బంగారంగా విరాజిల్లుతున్న సూరారంలోని కట్ట మైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం నుంచి ప్రారంభం కానున్నది. ఐదు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలు 12వ తేదీతో ముగియనున్నాయి. జాతర మహోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పాటు హైదరాబాద్ మహానగర పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేయనుండటంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు, దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.

రాందేవ్‌రావు వైద్యశాలలో 9న ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 7 : కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు వైద్యశాలలో మెడ, నడుము, వెన్నెముక నొప్పితో బాధపడుతున్న వారి కోసం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల సీఈవో ఎన్. యోబు ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యనిపుణులు హిమాన్షు, ఆర్.ప్రసాద్‌ల పర్యవేక్షణలో శిబిరం కోనసాగుతుందన్నారు. డాక్టర్ల సూచనల మేరకు క్యాంపులో ఎక్స్‌రే, బీఎండీ, న్యూరోపతి టెస్ట్, సీబీపీ, ఈఎస్ఆర్, సీఆర్‌పీ, ఎస్ ఆర్,, యూరిక్ ఆసిడ్, ఎస్ఆర్ఐటీబీ12డి, ఆర్ఏ ఫ్యాక్టర్ లాంటీ పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరికిచెరువును కాపాడుకుందాం

చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు

జగద్గిరిగుట్ట,ఫిబ్రవరి7 : కాబ్జాదారుల నుంచి పరికి చెరువును కాపాడుకుందామని చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు కోరారు. జగద్గిరిగుట్ట మఖ్ఖాంనగర్‌లో శుక్రవారం సమావేశం జరిపారు. కూకట్‌పల్లి, గాజులరామారం, జగద్గిరిగుట్ట వాసులంతా పరికి రక్షణచెరువుకోసం కలిసిరావాలని కోరారు. చెరువులను కాపాడకుంటే భవిష్యత్‌లో బెంగళూరులో లాగా నీటికష్టాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించినా కబ్జాదారులు పూడ్చివేతలు సాగిస్తున్నారని తెలిపారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణాలు, మట్టిపోతకు సంభంధించిన ఫొటోలు ప్రదర్శించారు. మెదట్లో 62 ఎకరాలుగా ఉన్నపరికి చెరువు ప్రస్తుతం 15 ఎకరాల్లోపే కనిపిస్తోందన్నారు. వెంటనే హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఈప్రాంతనేతలు చెరువు సమస్య పరిస్కారానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉమామహేష్, సాయికుమార్, పవన్, మోహన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

హైడ్రా పరిశీలన తర్వాత చెరువు సమీపంలో మట్టిపారబోత

నిరుపేదలకు మెరుగైన విద్యనందించాలి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో బాలానగర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం



గ్లాండ్ ఫార్మా ఫౌండేషన్ ట్రస్టీ డైరెక్టర్ రఘునాథన్, ఉపాధ్యక్షులు పి.సంపత్‌కుమార్‌లను పూలబొకేలు, శాలువాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, ఫిబ్రవరి 7: నిరుపేదలు ఎక్కువగా ఉండే బాలానగర్‌లో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మించినట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధి చెరబండరాజునగర్‌లో సకల సౌకర్యాలతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్లాండ్ ఫార్మా సీఎస్ఆర్ ఫౌండేషన్ ట్రస్టీ డైరెక్టర్ రఘునాథన్, ఉపాధ్యక్షులు పి.సంత్‌కుమార్, మండల విద్యాధికారి హరీశ్ చంద్ర, ప్రధానోపాధ్యాయురాలు అరుణ్‌జ్యోతి, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్లాండ్ ఫార్మా సీఎస్ఆర్ ఫౌండేషన్ ట్రస్టీ డైరెక్టర్ రఘునాథన్, ఉపాధ్యక్షులు పి.సంత్‌కుమార్‌లకు శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెరబండరాజునగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నత పాఠశాల లేక నిరుపేదల బిడ్డలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన విద్య అందించాలనే సంకల్పంతో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సౌజన్యంతో సకల సౌకర్యాలు కల్పించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని పిరోజ్‌గూడ, రాజీవ్‌గాంధీనగర్‌లలో సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలను నిర్మించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అనేక పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి తన వంతు సహకారాన్ని అందించినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు విద్య అందించాలన్నదే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంకల్పం అన్నారు. కేసీఆర్ ఆలోచనలకు తన వంతు సహకారంగా కార్యాచరణ రూపొందించడం పనిగా ఎంచుకున్నట్లు స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చెరబండరాజునగర్‌లో ప్రభుత్వ పాఠశాలను నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. గ్లాండ్ ఫార్మా పరిశ్రమ ట్రస్టీ 89 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు 7 అంగన్‌వాడీ చిన్నారులకు ఉచిత బ్రాక్‌ఫాస్ట్ సదుపాయాన్ని కల్పించి సేవలందిస్తున్నట్లు తెలిపారు. చెరబండరాజునగర్‌లోని ఉన్నత పాఠశాల భవనంలో 20గదులు నిర్మించినట్లు తెలిపారు. విద్యార్థులకు సౌలభ్యంగా ఉండటం కోసం డైనింగ్ హాల్, మీటింగ్‌హాల్, కంప్యూటర్ హాల్, సైన్స్ హాల్, గేమ్స్ గది, గ్రంథాలయ గదులతో పాటు తరగతి గదులు నిర్మించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేయవచ్చిని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు దారం వెంకటేశంగుప్త, అంబటి సునీల్‌కుమార్ గుప్త, ఖాజా, రవీందర్, పంజా రాంచందర్ ముదిరాజ్, రత్నం, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, ప్రేంకుమార్, యెలిజాల యాదగిరి, సుజాతగౌడ్, కవిత స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లోని బయోమైనింగ్ పనుల పరిశీలన

బయో మైనింగ్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ జే.శ్రీనివాసరావు తదితరులు

దుండిగల్, ఫిబ్రవరి 7, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డి.పోచంపల్లిలోని సర్వే నెంబర్ 120 లో ఉన్న డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న బయో మైనింగ్ పనులను హైదరాబాద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పట్ల ఆయన సానుకూలంగా స్పందించడంతోపాటు మిగిలిన పనులను తరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, ఏఈ ,సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సాత్విక్ తో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

జీడిమెట్ల, ఫిబ్రవరి 7: దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలొని ఎస్ఆర్ నాయక్ నగర్‌లో గల శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20వ వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కొంపల్లి మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, కొంపల్లి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్రా అశోక్, పుష్పాల భాస్కర్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పి.వి.భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, పూర్ణచందర్ గుప్త, జగతయ్య, అనిల్, రామకృష్ణ, దుర్గారావు, మహేందర్ రెడ్డి, వల్లూరి ప్రసాద్, రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు బోబ్బా రంగరావు, బొబ్బ ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, అలూరి వెంకట శేషయ్య, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో రేవంత్ విఫలం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు నర్సింహయాదవ్, సతీశ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, మహేశ్వరి, తాసిల్దార్ శ్రీనివాస్‌రావు

బాలానగర్, ఫిబ్రవరి 7 : పేదింటి ఆడబిడ్డల పెండ్లీలకు ఆసరాగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పథకంతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంపై తాను ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలానగర్ తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీశ్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, మహేశ్వరీలతో కలిసి ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 130 మందికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద ఆడ బిడ్డల పెండ్లికి పెద్దన్నగా మాజీ సీఎం కేసీఆర్ ఆదుకునేందుకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా.. తులం బంగారం ఇవ్వకపోవడం పట్ల పేదింటి కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు. తప్పుడు హామీలతో ఆశలు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజల పక్షాన అండగా నిలిచి ఆడుపడుచులకు తులం బంగారం ఇచ్చే వరకు ప్రభుత్వంపై పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు.

అధికార పక్షానికి కొమ్ముకాస్తున్న అధికారులు

అధికారులు (తాసీల్దార్లు) అధికార పక్ష నేతలకు కొమ్ము కాస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తాసీల్దార్ల పనితీరుపై మండి పడ్డారు. గతంలో నియోజకవర్గం ప్రజలకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత కార్యక్రమంలో భాగంగా తన కార్యాలయం వద్ద భోజనాలు పెట్టి చెక్కులు అందజేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు తాను బోజనాలు పెట్టకుండ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పక్కనియోజకవర్గం శేరిలింగంపల్లిలో అక్కడి ఎమ్మెల్యే తన ఇంటి వద్దనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేయవచ్చు గానీ కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే ఇంటి వద్ద కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఇవ్వకూడదా? ఇదెక్కడి అన్యాయం?ఇదెక్కడి అరాచకం అని అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐ నాగమణి, ఇతర సిబ్బంది, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాత శివాలయంలో నవగ్రహాల మండపానికి భూమిపూజ

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి గ్రామంలోని పాత శివాలయంలో నవగ్రహాల మండపం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ సమీపంలోని కూకట్‌పల్లి అపర కర్మల భవనం వద్ద నూతనంగా నిర్మించనున్న శివాలయం(నీలకంఠేశ్వర ఆలయం) నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావులు భూమిపూజ చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 7: వసంతనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. నేడు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకల్‌ప్లాట్స్, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, సర్దార్‌పటేల్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, వసంత నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

– మాదాపూర్:రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చందనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నూతన ఫీడర్‌లను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో శనివారం పలు ఫీడర్‌లలో తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ దీప్తి తెలిపారు. ఇందులో భాగంగా 11కెవి ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, 11కెవి మార్తాండ నగర్ ఫీడర్ పరిధిలో ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, మార్థాండనగర్ అన్ని చోట్ల విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు ఆమె తెలిపారు.

దుండిగల్‌లో...

దుండిగల్:కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి, 33/11 కేవీ నిజాంపేట్ సబ్ స్టేషన్ పరిధి లోని 11 కెవి నిజాంపేట్ ఫీడర్, 11 కెవి శ్రీనివాస కాలనీ, 11 కెవి జర్నలిస్ట్ కాలనీ, 11 కెవి భవ్య ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నా 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఏఈ రాజు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంపేట పరిధిలోని నారాయణ పెట్రోల్ పంప్, ఈశ్వర్ విల్లాస్, భవ్య ఆనందం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామన్నారు.

నైపుణ్యం ఉన్న కార్మికులకు సురక్షిత ఉద్యోగ అవకాశాలు

30మంది ఎలక్ట్రీషన్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన టోమ్‌కాన్

మాదాపూర్, ఫిబ్రవరి 7: నైపుణ్యం కలిగిన కార్మికులకు సురక్షితమైన ఉపాధి అవకాశాలను కల్పించడం టోమ్‌కాన్ ముఖ్య లక్ష్యమని ఐఎఫ్ఎస్ ఇండస్ట్రీస్, సీఈఓ, స్పెషల్ సెక్రటరీ, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని న్యాక్ క్యాంపస్‌లో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టోమ్‌కాన్) ఇండో యూరో సింక్రోనైజేషన్, ఆర్‌పీ సొల్యూషన్స్ జీహెచ్‌బీహెచ్ సంయుక్తంగా అంతర్జాతీయ ఉద్యోగ ఒప్పందాల పంపిణీని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఎఫ్ఎస్ ఇండస్ట్రీస్, సీఈఓ, స్పెషల్ సెక్రటరీ, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి విచ్చేసి జర్మన్ వర్సిటీ ఎండీ రాజ్ వెంకట్, ఇండో యూరో సింక్రోనైజేషన్ సీఈఓ, డాక్టర్ ఎన్. బంగారు రాజు, న్యాక్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ శాంతి శ్రీ, ఆర్‌పి సొల్యూషన్స్ జీఎంబీహెచ్ ఎండి వెంకట్‌రెడ్డి, ఆర్‌పి సొల్యూషన్స్ జీఎంబీహెచ్ ఎండీ అల్వారో పెరైరాతో కలిసి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టోమ్‌కాన్ నైపుణ్య కార్యక్రమాలను పటిష్టంగా, నైతికంగా సురక్షితంగా అమలు చేయడంలో తమ నిబద్ధతను వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం జర్మన్ వర్సిటీ ఎండీ రాజ్ వెంకట్ మాట్లాడుతూ..టోమ్‌కాన్, ఐఈఎస్, ఆర్‌పీ సొల్యూషన్స్ జీఎంబీహెచ్‌ల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పడటంతో నైతిక, సమగ్రమైన అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను కల్పించచేందుకు ఎంతో కృషి దాగి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానంగా 30 మంది ఎలక్ట్రీషన్లకు ఉద్యోగ ఒప్పందాలు పంపిణీ చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. జర్మనీలో వృత్తిపరమైన ప్రయాణానికి ఇది ప్రాముఖ్యతను కల్పించడంతో పాటు మరిన్ని అవకాశాలకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ శుక్రవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నర్సింగి జయభేరి టెంపుల్ బ్రీ కాలనీలోని తన నివాసంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకాన్ని పార్టీపై ఉన్న విశ్వాసానికి, ప్రజల సేవకు అంకితం చేస్తానని, తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ నాయకత్వం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

– కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి7

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ షిరిడీ సాయి బాబా దేవాలయ 4వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, జూపల్లి కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, దొడ్ల రామకృష్ణ గౌడ్‌లతో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

– మియాపూర్, ఫిబ్రవరి 7

కొంపల్లి దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణం

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కొంపల్లి మున్సిపాలిటీ 2వ వార్డులో దుర్గమ్మ మహంకాళి ఆలయంలో నిర్వహించిన అమ్మవారి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు శాంతి, సమృద్ధి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకొంటూ.. ఇలాంటి భక్తి కార్యక్రమాలు ప్రజల మనోభావాలకు శక్తినిచ్చేలా, సమాజంలో సానుకూల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జందా మంజూల కుమార్, కృష్ణాగౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7

చివరి నివాసాలకు తాగునీరందించాలి

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నందమూరినగర్ కాలనీలో చివరిగా ఉన్న ప్రతి నివాసానికి తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్రావు అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు లైన్లను పరిశీలించుకుని ఎటువంటి సమస్యలేకుండా చూడాలన్నారు. నందమూరి నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యపై అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న వాల్వ్‌కు తక్షణమే మరమ్మతులు పూర్తి చేసి నీటి సరఫరాను మరింత మెరుగుపరచాలన్నారు. వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కార్పొరేటర్ శ్రీనివాస్రావు స్పష్టం చేశారు.

–మియాపూర్ , ఫిబ్రవరి 7

వైభవంగా గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

దుండిగల్, ఫిబ్రవరి 7: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వారిది, 30 డివిజన్, నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. వేద పండితులు లక్ష్మీగణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠాపన చేశారు జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించార